# రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
# పఠనాభివృద్ధి కేంద్రం - బాలల పత్రిక

## జిల్లా విద్యా శిక్షణా సంస్థ పాత్ర

విద్యార్థులు ఉపాధ్యాయులలో పఠనాసక్తిని పెంపొందించి పిల్లల్లో భాష, సాహిత్యం పట్ల అభిలాషను పెంపొందించేందుకు మరియు జిల్లా విద్యా శిక్షణా సంస్థలను బలోపేతం చేసేందుకు కింది కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి.

- జిల్లా విద్యా శిక్షణా సంస్థలో పుస్తకాలు, మ్యాగజైన్, జర్నల్స్ అందుబాటులో ఉంచేందుకు మరియు బాలల మాసపత్రికను ప్రతి నెలా (09 నెలల పాటు) ప్రచురించేందుకు సకాలంలో జిల్లా పథక కార్యాలయం నుండి అవసరమైన నిధులు విడుదల చేయాలి.
- పిల్లలు, ఉపాధ్యాయుల నుండి ప్రతినెలా కథలు, పద్యాలు, పాటలు, చిత్రాలు, ఆటలు, వ్యాసాలు, హాస్యాలు, కార్టూన్లు, అనుభవాలను పాఠశాలల నుండి (స్కూల్ కాంప్లెక్స్‌ల ద్వారా) మండల రిసోర్స్ పర్సన్స్, మండల విద్యాధికారులు సేకరించి జిల్లా విద్యాశిక్షణా సంస్థలోని పఠనాభివృద్ధి కేంద్రానికి పంపాలి.
- స్కూల్ కాంప్లెక్స్‌లు బాలసాహిత్యం సేకరణలో కీలకపాత్ర వహించాలి.
- జిల్లా విద్యా శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఛైర్మన్‌గా సాహిత్యంలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో వ్యక్తులతో ఎడిటోరియల్ బోర్డు ఏర్పాటు చేయాలి.
- కార్యశాలలను నిర్వహించి మండలాల నుండి వచ్చిన బాలసాహిత్యమును ఎడిటింగ్ చేయాలి.
- ప్రతి నెలా బాలల మాసపత్రికను పాఠశాలలు, స్కూల్ కాంప్లెక్స్‌లు, మండల రిసోర్స్ కేంద్రాలకు అందేటట్లుగా చర్యలు చేపట్టాలి.
- ‘‘చదువు - ఆనందించు’’ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు గ్రంథాలయ పుస్తకాలు చదవడానికి గాను కేటాయించిన పీరియడ్‌లో ఈ బాలల మాస పత్రికను చదివించాలి.
- ఈ బాలల మాసపత్రికను ఉపాధ్యాయులు భాషా బోధనకు ఒక వనరుగా ఉపయోగించాలి.
- జిల్లా వెబ్‌సైట్ నందు ఈ మాస పత్రికలను ఉంచాలి.
- విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాహితీవేత్తల నుండి అభిప్రాయాలు మరియు సూచనలను స్వీకరించి మెరుగైన బాలల మాసపత్రికను వెలువరించడం జరగాలి.
- నవంబర్ 14 నుండి 21 వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాల సందర్భముగా పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండల స్థాయిలలో జిల్లా స్థాయిలో పఠనోత్సవాలు నిర్వహించాలి.
- కస్తూర్బాబాలికా విద్యాలయాలు, ప్రత్యేక ఆవాస శిక్షణా కేంద్రాలు, Season Hostels కు ఈ పత్రికలను పంపాలి.

- ఆంగ్ల భాషకు సంబంధించిన విషయాలకు కూడా తగు ప్రాధాన్యత ఇవ్వాలి.
- పాఠశాల కార్యక్రమాలు, వినూత్న కార్యక్రమాలు, విజయగాథలు మొదలగు వాటిని బాలల మాసపత్రిక ద్వారా అందరికి తెలియజేయాలి.

## పఠనాభివృద్ధి కేంద్రం - మండల స్థాయి

జిల్లా విద్యా శిక్షణా సంస్థలోని పఠనాభివృద్ధి కేంద్రం ద్వారా ప్రతి నెలా ప్రచురించబడుతున్న బాలల మాసపత్రిక మాదిరిగా మండల స్థాయిలో ప్రతి నెలా బాలల పత్రిక ప్రచురణ నిమిత్తం అందుకు తగు విషయసేకరణ (సాహిత్యం) జరగాలి.

- మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి ఛైర్మన్‌గా, సాహిత్యంలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ఎడిటోరియల్ బోర్డు ఏర్పాటు చేసి మండలంలోని పాఠశాలల నుండి, స్కూల్ కాంప్లెక్స్‌ల నుండి వచ్చిన సాహిత్యాన్ని ఎంపిక చేసి ఎడిటింగ్ చేయాలి.
- మండల వనరుల కేంద్రంలో పఠనాభివృద్ధి కేంద్రం నెలకొల్పాలి. ఈ కేంద్రంలో కథా వాచకాలు, కథా పుస్తకాలు, స్నేహబాల కార్డులు వివిధ రకాల పత్రికలు, బాలసాహిత్యం, ఉపాధ్యాయ రిఫరెన్స్ పుస్తకాలు, విద్యాసంబంధ పుస్తకాలు, గ్రంథాలను ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచి వినియోగించేందుకు సహకరించాలి.
- స్థానిక అంశాలకు, పిల్లల, ఉపాధ్యాయుల అనుభవాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి 3 లేక 4 నెలలకు పత్రికను రూపొందించి ప్రచురించాలి లేదా డి.టి.పి చేయించి ఫోటో కాపీ చేసి, తమ పరిధిలో ఉన్న పాఠశాలలో ప్రతులను పంపాలి. దీనికి సమాజ, సాహితీవేత్తల, విద్యాభిమానుల నుండి ఆర్థిక సహకారం పొందాలి.
- పఠనాభివృద్ధి కేంద్రం ద్వారా మండల స్థాయిలో విద్యార్థులకు భాషానైపుణ్య పోటీలు, క్విజ్‌లు, భాషోత్సవాలు నిర్వహించాలి.
- ప్రతి నెల జరిగే ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పఠనాభివృద్ధి కార్యక్రమము ఒక అంశంగా ఎజెండాలో ఉండాలి.

## పఠనాభివృద్ధి కేంద్రం - స్కూల్ కాంప్లెక్స్ స్థాయి

మండల వనరుల కేంద్రంలో పఠనాభివృద్ధి కేంద్రం ద్వారా ప్రతి నెలా ప్రచురించబడుతున్న బాలల మాసపత్రిక మాదిరిగా స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో ప్రతి నెలా బాలల పత్రిక ప్రచురణ నిమిత్తం అందుకు తగు విషయసేకరణ జరగాలి.

- స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఛైర్మన్‌గా సాహిత్యంలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ఎడిటోరియల్ బోర్డు ఏర్పాటు చేసి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల నుండి వచ్చిన సాహిత్యాన్ని ఎంపిక చేసి ఎడిటింగ్ చేయాలి.
- స్కూల్ కాంప్లెక్స్‌లో పఠనాభివృద్ధి కేంద్రం నెలకొల్పాలి. అందులో వివిధ రకాల మాడ్యూల్స్, పత్రికలు, బాలసాహిత్యం, ఉపాధ్యాయ రిఫరెన్స్ పుస్తకాలు, ముఖ్యమైన పుస్తకాలు, గ్రంథాలను ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచాలి. వాటిని వినియోగించేందుకు సహకరించాలి.
- స్థానిక అంశాలకు, పిల్లల ఉపాధ్యాయుల అనుభవాలకు ప్రాధాన్యత నిస్తూ స్థానిక సంస్థలు, విద్యావేత్తలు, సాహితీవేత్తల ఆర్థిక సహకారంతో ప్రతి 3 లేదా 4 నెలలలొకసారి పత్రికను

రూపొందించి ప్రచురించాలి. లేదా డి.టి.పి చేయించి పోటోకాపీలు తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలకు పంపాలి.

- పఠనాభివృద్ధి కేంద్రం ద్వారా స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు భాషానైపుణ్య పోటీలు, సెమినార్లు, క్విజ్‌లు, భాషోత్సవాలు నిర్వహించాలి.
- స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌లో పుస్తక సమీక్ష, పఠన కేంద్రం, పఠనాభివృద్ధి కార్యక్రమము ఒక అంశంగా ఎజెండాలో ఉండి చర్చించాలి.

## పాఠశాల స్థాయి

- "చదువు ఆనందించు" కార్యక్రమము భాగంగా పాఠశాల టైంటేబుల్‌లలో ప్రతి తరగతికి ప్రత్యేకంగా గ్రంథాలయం పీరియడ్లు కేటాయించాలి. మరియు అమలు చేయాలి.
- పాఠశాలలో అందుబాటులో ఉన్న బాలసాహిత్యాన్ని తరగతి వారీగా గ్రంథాలయాలు ఏర్పర్చాలి. వాటిని పాఠశాలలో ఏర్పర్చిన బాలలసంఘాలు "గ్రంథాలయం కమిటీ వారు నిర్వహిస్తారు. ఈ గ్రంథాలయం కమిటీయే పాఠశాలలో "రీడింగ్ క్లబ్" నిర్వహిస్తారు.
- తరగతి గదిలో ఉపాధ్యాయుడు ముఖ్యంగా భాషాబోధనకు పాఠశాల గ్రంథాలయం పుస్తకాలు, బాలసాహిత్యంను వినియోగించాలి.
- 1, 2వ తరగతి పిల్లలకు "వాన చినుకులు" పుస్తకాలను చదువేటట్లు చేయాలి.
- ప్రతి పాఠశాలలో నవంబర్ 14 నుండి 21 వరకు గ్రంథాలయ ఉత్సవాలను జరపాలి. దానిలో భాగంగా పిల్లలతో పఠనోత్సవాలు జరపాలి. అందుకంటే ఎక్కువ పుస్తకాలు చదివిన విద్యార్థులకు "అవార్డ్" లేదా బహుమతులు ఇవ్వాలి.
- పాఠశాల గ్రంథాలయానికి స్థానిక ప్రజల నుండి పుస్తకాలు సేకరించాలి.
- గ్రంథాలయం వారోత్సవాల సందర్భంగా పుస్తకాల ప్రదర్శన పెట్టాలి.
- ప్రతి పాఠశాలలో తమ పిల్లలచే రాసిన లేదా సేకరించిన కథలు, పాటలు, గేయాలు, వ్యాసాలు మొదలగు వానిని 3 నెలలకొకసారి పాఠశాల మాగ్య జైన్లగా రూపొందించాలి.
- పై వాటిలో అత్యుత్తమైనది స్కూల్ కాంప్లెక్స్, యం.ఆర్.సి, డైట్‌లో రూపొందించే మ్యాగజైన్‌కు పంపాలి.